అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం 18 మార్చి 2023

సర్పంచ్‌కు సన్మానం


సర్పంచ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్ వాడి గ్రామ సర్పంచ్ గౌళే యాదవ్‌ను కంటి వెలుగు బృందం శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటివెలుగు ముగింపు కార్యక్రమంలో సన్మానించారు. కంటివెలుగు వైద్య సిబ్బంది మాట్లాడుతూ గత రెండు రోజులుగా కంటి వెలుగు కార్యక్రమంలో బృందానికి సర్పంచ్ సహకరించి గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించేందుకు సహకరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, కంటి వెలుగు బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి



నవతెలంగాణ-పిట్లం

మండలంలోని చిల్లేర్గి గ్రామానికి చెందిన రమేష్ (30) యువకుడు గుండెపోటుతో హైదరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం.. రమేశ్ జీవనోపాధి నిమిత్తం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం విధులు నిర్వహించుకొని ఇంటికెళ్లి కొడుకుతో సరదాగా గడుపుతుండగా అకస్మాత్తుగా చాతి నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలాడు. అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. దీంతో మృతదేహాన్ని స్వగ్రామమైన చిల్లేర్గి గ్రామానికి తీసుకురాగా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్
- ప్రజా వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టాలని పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానలకు నిరసనగా పెద్ద ఎత్తున పోరాటాలకు అందరూ సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీకి పెద్దఎత్తున తరలిరావాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను గంపగుత్తగా కార్పొరేట్లు అయిన ఆదానీ, అంబానీలకు అప్పజెప్పడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తన నిజాయితీ నిరూపించుకుంటుందని ఎద్దేవ చేశారు. దేశంలో మొదటి నుండి వామపక్షాలు ప్రజా సంఘాలు ప్రైవేటి కరణ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నట్టు తెలిపారు.

ప్రస్తుత పరిణామాలతో డొల్ల కంపెనీలు, సూట్ కేస్ కంపెనీలతో ఆదానీ లక్షల కోట్ల సామ్రాజ్యం కుప్పకూలిపోతుందని దీని పర్యావసనం భారత దేశ ప్రజానీకం మీద తీవ్రంగా పడుతుందని తెలిపారు. పేద ప్రజల


మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

కష్టార్జితమైన ఎల్ఐసి బ్యాంకింగ్ రంగంలో ఈ ప్రభావం మరింత ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు. దేశం కోసం ధర్మం కోసం పేరుతో భావోద్వేగాలతో ప్రజలను రెచ్చగొట్టి దేశ ప్రజల ఆస్తిని దొంగలు దొంగలు పంచుకుంటూ ప్రజలను బికారిలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ సంస్థల పరిరక్షణ, రైతు ప్రయోజనాల కోసం కనీస మద్దతు ధర, విద్యుత్ చట్టం వ్యతిరేకంగా, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కోసం, నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన వస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో ఢిల్లీలో తెల్చు కునేందుకు ప్రజాసంఘాలు ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీకు పిలుపునిచ్చారు. గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలంతా ఢిల్లీకి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు సమాధి కడదామని ఆయన పేర్కొన్నారు. దేశంలో కనీస వేతనల అమలు కావడం లేదని ,కొత్తగా ప్రవేశపెట్టిన అగ్నిపత్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వమే ధాన్యం దాని సేకరణ చేపట్టాలని అందరికీ ఉపాధి కల్పించేలా 200 రోజుల పని 600 రూపాయల రూపాయల వేతనం గ్యారెంటీ చేయాలని కోరారు. దేశంలోనే ఆదర్శంగా ఉన్న కేరళ తరహాలో ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు అవసరమైన 14 రకాల వస్తువులను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. దళితులు బడుగు బలహీన వర్గాల పై దాడులు మహిళలపై దాడులు అరికట్టాలని సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అందరికీ విద్య వైద్యం అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆ విధమైన పోరాటం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతుందని అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకర్‌గౌడ్, నూర్జహాన్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగాధరప్ప, పల్లపు వెంకటేష్, వ్యవసాయ కార్మికుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యేశాల గంగాధర్, పెద్దివెంకట్‌రాములు మాట్లాడారు. కార్యక్రమంలో కార్యక్రమంలో భూమన్న, గంగామణి లింగం శంకర్,పద్మ, గోవర్ధన్, కడెం రాజు, ప్రజలు తదిత పల్లపురులు పాల్గొన్నారు.


హాజరైన ప్రజలు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

చిక్కులు లేని ప్లాట్లు

- వేలంపాటలో సొంతం చేసుకోవచ్చు : అదనపు కలెక్టర్
- 9 ప్లాట్ల విక్రయంతో రూ.96.75 లక్షల ఆదాయం

నవతెలంగాణ-కామారెడ్డి

ఎటువంటి చిక్కులు లేని ప్లాట్లను ప్రజలు వేలంపాట ద్వారా సొంతం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శుక్రవారం ధరణి టౌన్షిప్ లోని ప్లాట్ల వేలం కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి టౌన్షిప్ పూర్తి విస్తీర్ణం 50.29 ఎకరాలు ఉందని తెలిపారు. ధరణి టౌన్షిప్ చుట్టూ రక్షణ గోడ తో సహా లేఅవుట్ చేసిన గేటెడ్ కమ్యూనిటీ టౌన్షిప్, ఈ స్థలానికి రెండోవైపులా ఇన్, అవుట్ గేట్లు ఉన్నాయని చెప్పారు. సైట్ లోపల 45 అడుగుల ప్రధాన రహదారులు, 30 అడుగుల అంతర్గత రహదారులు ఉన్నాయని పేర్కొన్నారు. 44వ నెంబర్ జాతీయ రహదారికి సమీపంలో రామారెడ్డి రోడ్డులో 100 పీట్ల రహదారిని అనుకొని ఈ దరణి టౌన్షిప్ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ధరణి టౌన్షిప్ కి డిటిసిపి లేఅవుట్ అప్రూవల్ ఉందని చెప్పారు. ఇది ఈస్ట్ పేస్ టౌన్షిప్ అని పేర్కొన్నారు. ప్లాట్లు 266, 200, 150, 100 చదరపు గజాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈఎండి రూ.10 వేలు కలెక్టర్, కామారెడ్డి పేరిట డిడి రూపంలో చెల్లించాలని సూచించారు. డిడి చెల్లించిన వారు వేలంపాటలో పాల్గొని తమకు నచ్చిన ప్లాటును సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు.

కాగా ధరణి టౌన్షిప్ లోని 8 ప్లాట్లు వేలంపాట ద్వారా విక్రయించగా శుక్రవారం రూ.96.75 లక్షల ఆదాయం వచ్చిందని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు.


వేలం పాటలో పాల్గొన్న ఔత్సాహికులు

బడిలో బయోమెట్రిక్ మిషన్ చోరీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పాత పోలీస్ స్టేషన్ సమీపంలో గల ప్రాథమిక పాఠశాలలో బయోమెట్రిక్ మిషన్ స్పీకర్ చోరీకి గురైంది. ప్రధానోపాధ్యాయులు సూరయ్య శుక్రవారం పోలీసులుకు ఫిర్యాదు చేశారు. పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయులు అటెండెన్స్ కోసం ఉపయోగించే బయోమెట్రిక్ డివైస్‌తో పాటు ప్రతిరోజు పాఠశాల కార్యక్రమాలకు ఉపయోగించె బ్లూటూత్ స్పీకర్ విత్ మైక్‌ను గురువారం యధావిధిగా పెట్టి వెళ్లగా.. తెల్లారి వచ్చే చూసే సరికి కనిపించలేదు. స్టాఫ్ రూం తలుపులు పగులగొట్టి ఉన్నట్టు తెలిపారు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

కందులు, మినుములు పంపిణీ


విత్తన బ్యాగులను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా వచ్చిన కందులు, పెసర్లు, మినుములను ఏడిఏ అపర్ణ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ అపర్ణా మాట్లాడుతు రైతులకు ఉచితంగా ఆహార భద్రత పథకం వ్యవసాయ శాఖ ద్వారా వచ్చిన మినీ కిట్స్ విత్తనాల బ్యాగులను రైతులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, సర్పంచ్ జాలిగామ నాంపల్లి, కానుగంటి నాగరాజు, సిద్ధ రాములు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ


చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేసిన నాయకులు

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం అధ్యక్షులు శ్యామయ్య చాకలి ఐలమ్మ విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. తెలంగాణ ఉద్యమకారుని వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సంతోష్, క్యాషియర్ లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ బాలయ్య, సీనియర్ నాయకులు బిక్కాజి బల్వంత్రావు, బిక్కాజి దిలీప్, మాలిస్ కమలాకర్ రావు, రజక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాత పాటకే.. పాత కాపుకే

- మేకల సంత వేలంపాట దక్కించుకున్న సిరాజొద్దీన్
- జీపీ నిర్ణయించిన ధరలే వసూలు చేయాలి : గ్రామస్తుల డిమాండ్

నవతెలంగాణ-నవీపేట్

నవీపేట్ మేకల సంత వేలంపాట పాత రికార్డు ధర 55 లక్షల 16వేలకు పాత కాపు సిరాజొద్దీన్ దక్కించుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవసారి వేలంపాట నిర్వహించగా మేకల సంతను సిరాజొద్దీన్ రద్దయిన పాత ధర 55 లక్షల 16 వేలకే దక్కించుకున్నారు. అలాగే రెండవసారి వారాంతపు సంతకు అప్ సెట్ ధర రాకపోవడంతో రద్దు చేశారు. సులబ్ కాంప్లెక్స్ డాక్టర్ వాటర్‌లకు మూడవసారి సైతం అప్సెట్ ప్రైస్ రాకపోవడంతో రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ మరియు పాలకవర్గం, వేలంపాట ధరలు పాల్గొన్నారు.

పంచా యతీ నిర్ణయించిన ధరలనే వసూలు చేయాలి

మేకల సంతలో పంచాయతీ నిర్ణయించిన ధరలనే వసూలు చేయాలని పటాదారులు, స్థానికులు సర్పంచ్ ఏటీఎస్ శ్రీనివాస్‌ను కోరారు. మేకల సంతలో క్రయవిక్రయ దారుల వద్ద ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని కాబట్టి పంచాయతీ పాలకవర్గం నిర్ణయించిన ధరలను ధరల పట్టికను సంతలో ఏర్పాటు చేయాలని అదేవిధంగా క్రయ విక్రయదారులకు ధరలపై అవగాహన కలిగేలా ఆటోలో మైకు ద్వారా ప్రచారం చేయాలని కోరారు. దీంతో సర్పంచ్ ఏటిఎస్ శ్రీనివాస్ తనకు రాతపూర్వకంగా విన్నవిస్తే ఖచ్చితంగా స్పందిస్తానని అన్నారు.


వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటిపన్నుల వసూలు చేపట్టాలి

- 100 శాతం టార్గెట్ చేరాలి
- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

ఇంటి పన్నుల వసూలు 100 శాతం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో పల్లె ప్రగతి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మార్చి 31 లోపు 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఇప్పటివరకు 78 శాతం పన్నులు వసూలు చేసినట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

మిషన్ అంత్యోదయ ఈనెల 20 లోగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లోని నర్సరీలో విత్తనాలు నాటాలని చెప్పారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాల్లో పొడి చెత్తను సేకరించాలని పేర్కొన్నారు. తడిచెత్తను సేకరించి గ్రామాల్లోని డంపింగ్ యార్డ్ వద్ద సేంద్రియ ఎరువులను తయారు చేయాలని తెలిపారు. తయారుచేసిన సేంద్రియ ఎరువులను రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. వైకుంఠధామాలలో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలని కోరారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి పల్లె ప్రగతి యాప్ లో నమోదు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, డీఆర్డీఓ సాయన్న, డిపిఓ శ్రీనివాసరావు, జెడ్పిసిఈఓ సాయగౌడ్, స్వచ్ఛభారత్ సమన్వయకర్త నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి రైతువేదికలో రైతులకు యాసంగి పంటల పైన వచ్చే పురుగులు, తెగుళ్ల నివారణపై శుక్రవారం అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వరి పంట ను పరిశీలించగా.. అగ్గి తెగులు, ఆకుముడత పురుగు ఎక్కువగా ఆశించినట్టు గుర్తించినట్టు తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ఐసొప్రోతయోలిన్ 1.5 లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలని, ఆకుముడత నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రామ్స్ /లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేసుకోవాలని రైతులకు ఏఈవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కార్యక్రమం లో ఆకుల రాజు, కుమ్మరి అంజయ్య, ఎడ్ల నందు, సంజీవ్, మోసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల రాములు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఈవో శ్రీనివాస్‌రెడ్డి

ఉగాది వేడుకలకు ఆహ్వానం


ఆహ్వానం అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంగడి బజార్ (వీక్లీ మార్కెట్) లో జరిగే శ్రీ శోభకృత్ నామ సంవత్సరం పురస్కరించుకొని 22వ తేదీ బుధవారం ఉగాది పండుగ సందర్భంగా ఎడ్లబండ్ల ప్రదర్శనను తిలకించడానికి రావాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజిబొద్దీన్, పార్టీ రాష్ట్ర నాయకులు నిట్టు వేణుగోపాల్ రావుకు ఆహ్వాన పత్రం అందజేశారు.

అధికారులతో సమీక్ష

ఆర్డీవో అధ్యక్షతన ఆర్డిఓ ఆఫీస్‌లో ఉగాది ఎడ్లబండ్ల ఉత్సవ కమిటీ సదర్ సంఘం ప్రతినిధులు తహశీల్దార్, టౌన్, రూరల్ సిఐ భిక్కనూర్ సీఐ మున్సిపల్ , ఫైర్ ఆఫీసర్, ఎలక్ట్రిసిటీ, ఎన్‌సిసి ఆఫీసర్, హెల్త్ ఆఫీసర్, మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ గ సమావేశం ఏర్పాటు చేసి ఎడ్లబండ్ల ప్రదర్శన జరిగే ఆలయల చుట్టూ రోడ్డు మార్గంలో గుంతలో మొరం, లైటింగ్, త్రాగు నీరు, హెల్త్, ఫైర్ సంబంధిత పనులను తొందరగా పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదర్ సంఘం ప్రతినిధులు గెరిగంటి లక్ష్మీనారాయణ ముదిరాజ్, రామారెడ్డి సాయిలు మున్నూరు కాపు, కుంబాల ప్రభాకర్ యాదవ్, అన్నారం వెంకట్ రెడ్డి, కంచర్ల నర్సగౌడ్, రిటైర్డ్ రాజిరెడ్డి పటేల్, కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల్, హఫీజ్ బెగ్, కోయల్ కార్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీల్లో హస్తం ఉన్నవారందరిపై చర్యలు తీసుకొని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీజేవైఎం నాయకుడు చేపూరి వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు ఒక పూట భోజనం చేస్తూ కడుపు చంపుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉంటూ తల్లిదండ్రులు భూములు అమ్మి పంపించిన డబ్బులతో కోచింగ్ సెంటర్లలో ఫీజులు కడుతూ ప్రిపేర్ అయ్యి పరీక్షలు రాస్తే చివరకు తినే పల్లెమును గద్దలు తన్నుకు పోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఉందని విమర్శించారు. క్వశ్చన్ పేపర్ లీక్ అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. లీకైన ప్రశ్నాపత్రాల ద్వారా నిర్వహించిన నోటిఫికేషన్ రద్దు చేయాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మహాలక్ష్మి మందిర ముఖ ద్వారానికి 50వేలు విరాళం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ గంగస్థాన్-2లోగల మహాలక్ష్మి దేవాలయానికి గూపన్‌పల్లికి చెందిన చిటికల వీరరెడ్డి కుమారుడు నరేష్ ఆలయ ముఖ ద్వారానికి 50వేల రూపాయలను కుటుంబ సభ్యులతో అర్చకులకు శుక్రవారం అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా విరాళాలు సేకరిస్తున్నట్టు తెలిపారు అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇవ్వదలుచుకున్నవారు అర్చకులు రాకేష్, సంతోష్ రెడ్డికి ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆలయక నిర్వహణ కమిటీ మెంబర్లు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఎవరైనా విరాళాలు అందజేయాలనుకుంటే కమిటీకి అందజేయాలని కోరారు. విరాళాలు అందించాలనుకునేవారు ఫోన్ నంబర్స్ మోహనరెడ్డి-94925 64449, సంజీవ్ రెడ్డీ - 98666 63619 సంప్రదించాలని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని పెద్దవాల్ గోట్ గ్రామానికి చెందిన నారాపోయిన నర్సవ్వ నిప్పంటుకొని ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ధర్పల్లి జడ్పిటిసి సభ్యులు, నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్ శుక్రవారం పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి, సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఆకుల తిరుమల్, సర్పంచ్ దాసు, ఎంపిటిసి చిన్నగంగు, ఉప సర్పంచ్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌పై సీపీకి విద్యార్థినుల ఫిర్యాదు

- కమిషనరేట్‌కు వచ్చిన తిరుమల ఫార్మసీ విద్యార్థినులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈవ్ టీజింగ్ చేస్తూ తమను సీనియర్ విద్యార్థులు వేధిస్తున్నారని, వారి నుంచి కాపాడాలని ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజును కలిసి డిచ్‌పల్లి మండలం నడిపల్లి వద్ద గల తిరుమల ఫార్మసీ కళాశాల విద్యార్థినులు ఫిర్యాదుచేశారు. తమను ఫార్మసీ నాలుగో సంవత్సరం విద్యార్థులు వేధిస్తున్నారని వాపోయారు. ముఖ్యంగా వాష్‌రూమ్‌ల వద్ద వెకిలి చేష్టలు చేస్తూ, అసభ్యకరంగా కామెంట్లు చేస్తున్నారని వాపోయారు. ఈ విషయంలో కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. ఈ విషయంలో తమకు మద్దతుగా నిలిచిన తోటి విద్యార్థులపై సీనియర్లు దాడి చేసి కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వేధింపులు పక్కదోవ పట్టించేందుకే ర్యాగింగ్ జరగలేదని వేధించడం లేదని చెబుతున్నారని తెలిపారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసు కమిషనర్ కేఆర్ నాగరాజు విద్యార్థినులకు హామీ ఇచ్చారు.

ప్లాట్ ఫాం, సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సిర్నపల్లి రైల్వేస్టేషన్ లో రెండో ప్లాట్ ఫాం, సీసీ కేమరాలు ఏర్పాటు చేసి, భద్రత సిబ్బందిని నియమించాలని సర్పంచ్ తెలు విజయ్ కుమార్ క వినతి పత్రాన్ని రైల్వే అధికారులకు అందజేశారు. వెనుక వైపు ద్విచక్ర వాహనాలు పెట్టుకోవడానికి స్థలం చదును చేసి సిసి ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రత లేని కారణంగా పెట్రోల్ చోరీ చేస్తున్నారని వాహనాలకు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నార ఫూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫుడ్‌పార్క్ గాలికొదిలేశారు..

- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

వేలకోట్ల ఫుడ్ పార్క్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్కంపల్లి గ్రామశివారులోగల స్మార్ట్ ఆగ్రోఫుడ్ పార్కును శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సందర్శించారు. ఇప్పటివరకు ఎన్ని పరిశ్రమలను స్థాపించారు.. ఎంతమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఫుడ్‌పార్క్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 2008లో యూపీఎ ప్రభుత్వం ఇక్కడి రైతులు పండించే పంటలకు సంబంధించిన పరిశ్రమలను పెట్టడంకోసం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 470ఎకరాల భూమిని సేకరించి వారికి నష్టపరిహారం ఇచ్చిందన్నారు. ఆనాటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి చొరవతో అప్పటి అగ్రికల్చర్ మినిస్టర్ శరత్ పవార్‌ను ఒప్పించి ఈ ఫుడ్ పార్క్ ను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. కానీ వేల కోట్లతో చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ... రైతులకు లబ్ధి గాని, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి గాని కల్పించలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు ఎంపీల అరాచకాల వల్లే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక రంగాలు జంకుతున్నాయని, ఈ స్పెషల్ ఎకానమీ జోన్ ఫుడ్ పార్కును రివ్యూ చేసి పరిశ్రమలు వచ్చేటట్టు చర్యలు తీసుకొని, పరిశ్రమలను స్థాపించే వారికి అన్ని రకాల అనుమతులను ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. రాందేవ్ బాబాకు సంబంధించిన పతంజలి పరిశ్రమ ఈ ఫుడ్ పార్కులో స్థాపిస్తారని సందర్శనకు తీసుకొచ్చి పెద్ద ఎత్తున ఆర్భాటాలు చేశారని కానీ వెనక్కి తరలిపోవడానికి కారణమేమిటని అన్నారు. రాందేవ్ బాబా, పతంజలి బాలకృష్ణ, కల్వకుంట్ల కవిత ఇప్పుడు ఎటుపోయారని విమర్శించారు. ధర్మపురి అరవింద్‌కు బాబాలు బాగానే తెలుసని, ఈ ఫుడ్ పార్కులో రాందేవ్ బాబాని పరిశ్రమను స్థాపించేటట్టు సహకారం చేయాలని హితవు పలికారు. ఇందులో పసుపు, మొక్కజొన్న, సొయా బీన్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని 2016 బీజేపీ ప్రభుత్వం చెప్పిందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తెలంగాణ పారిశ్రామికవేత్తను ఎమ్మెల్యే బెదిరించారని పేర్కొన్నారు. టీఎస్ఐఐసీ నుంచి ఇక్కడ ఒక సూపర్ వైజర్‌ను నియమించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు లేవన్నారు. జోనల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడాలని ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదని నందిపేట సెజ్ కల్వకుంట్ల అవినీతికి బలై పోయిందన్నారు. ఇక్కడ ఎలాంటి పనులు జరగడం లేదని అభివృద్ధి కూడా లేదని బీజేపీ ఎంపీ కేంద్రం నుంచి కావాల్సిన నిధులు తెచ్చి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పతంజలి కంపెనీ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని కవిత పెద్ద ప్రచారం చేశారు. కానీ ఇప్పటికీ ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు కాలేదు. రాందేవ్ బాబాతో మాట్లాడి పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసేలా ఇక్కడి ఎంపీ కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు,అర్బన్ ఇంచార్జ్ తహర్బిన్, టీపీసీసీ సెక్రెటరీ గడుగు గంగాధర్, జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కేశ వేణు, మండల నాయకులు మంద మహిపాల్, పెంట ఇంద్రుడు దేగాం గంగారెడ్డి, బైండ్ల ప్రశాంత్, వైయస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

823మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 823 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ శుక్రవారం తెలిపారు. 18,455 మంది విద్యార్థులకు 17,632 మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. అందులో జనరల్ 15,933 మందికి 15,365 మంది హాజరుకాగా ఒకేషనల్ 2522 మంది విద్యార్థులకు 2,267 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యేపై అభాండాలు : బీఆర్ఎస్



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

రూరల్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకుడు భూపతిరెడ్డి రూరల్ ఎమ్మెల్యే టీఎస్ ఆర్టీసీ చెర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను విమర్శించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే రూల్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తుంటే రేవంత్ రెడ్డి రాగానే ఎమ్మెల్యే మీద నిందెలు వేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తారని అనుకొని తప్పుడు కూతలు కూస్తున్నాడని అన్నారు. ఇకనైనా జాగ్రత్త గా మాట్లాడాలని కోరారు. సమావేశంలో ఎంపిపి సంగీతారాజేందర్, సొసైటీ చెర్మెన్ మైలారం గంగారెడ్డి, వైస్ ఎంపీపి తోట రాజన్న, సర్పంచుల రాజారెడ్డి, సత్యానంద్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మైనారిటీ మండల అధ్యక్షుడు గౌస్ బాషా, అన్సార్, ప్రభాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్



కంటివెలుగును ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

పట్టణంలోని 17 వార్డులో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి వృద్దుల వరకు కంటి సమస్య ఉన్నవారు కేంద్రాలకు వచ్చి ఉచితంగా కళ్లద్దాలు, సరిపడు మందులు, డ్రాప్స్ తీసుకొని కంటి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితపవన్, వైస్ చైర్మన్ మున్ను బాయ్, కౌన్సిలర్ ఫయాజ్, ఇంతియాజ్, ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

బాలల సంరక్షణకే బాలల పరిరక్షణ కమిటీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న సీడీపీవో

మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన భీంగల్ ఐసిడిఎస్ సిడిపిఓ, కమిటీ కన్వీనర్ స్వర్ణలత మాట్లాడుతూ బాలల సంరక్షణ ముఖ్య ఉద్దేశంతో ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టడంలో కమిటీ తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. బాల బాలికల పరిరక్షణ కోసం పరిరక్షణ కమిటీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే కమిటీ సభ్యులను సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీవో సంతోష్ రెడ్డి, ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి, జేసీపీఎస్ విజయలక్ష్మి, చైతన్య, కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్, మండల వైద్యాధికారి నరసింహ స్వామి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సరస్వతి, సవిత, మండల సమైక్య అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

సిర్నాపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్లను నిలపాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



సమస్యలను వివరిస్తున్న సర్పంచ్

ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి రైల్వే స్టేషన్‌లో కాచిగూడ-నిజామాబాద్, కాచిగూడ అకోల రైళ్లను నిలపాలని కోరుతూ సర్పంచ్ తేలు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఎడిఆర్ఎం రామకృష్ణకు సమస్యలతో కుడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిర్నాపల్లి రైల్వేస్టేషన్ నాలుగు గ్రామాల మధ్య ఉందని, ఈ గ్రామాలకు కిలోమీటర్ల దూరంలో 44 జాతీయ రహదారి ఉండటం వల్ల బస్సు సౌక్యం సరిగా లేదని వారన్నారు. ఈ గ్రామాల ప్రజలకు రైళ్లే అనుకూలంగా ఉంటాయన్నారు. రెండు రైళ్లను నిలవక పోవడంతో విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారులు, ప్రమాణికులు, దినసరి కూలీలు ప్రయానానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే షకీల్‌పై కాంగ్రెస్ విమర్శలు అర్థరహితం

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్

నవతెలంగాణ-బోధన్



మాట్లాడుతున్న రవీందర్‌యాదవ్

బోధన్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే షకీల్ అమేర్‌పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం అర్ధరహితమని, అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సిగ్గుచేటని బోధన్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి భిక్షతో సాధించింది కాదని అది కొట్లాడి తెచుకున్నదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. టీడీపీ ఏజెంట్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్పడం వింతగా ఉందన్నారు. నోటుకి ఓటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి హయంలో షుగర్ ఫేక్టరీ ప్రైవేట్ పరం జరిగిందని, అప్పుడు మాట్లాడని మీరు ఇప్పుడు మాట్లాడం ఏంటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ పరం చేస్తానంటూ ఉపసంఘం వేసి దాన్ని అమలు చేసిఉంటే ఇప్పుడు షుగర్ ఫ్యాక్టరీకి ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ గురించి గాని, కేసీఆర్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు దూప్ సింగ్, బెంజర్ గంగారాం, జవీద్, అబ్దుల్లా, హమీద్, అశ్వక్, మారుతి మందిర్ చైర్మన్ అశోక్ రెడ్డి, నాగన్ పల్లి మధు, జాదవ్ ప్రవీణ్ నాయక్, అడ్లూరి నరేష్, మహమ్మద్ షేక్, సాగర్, సిరివేసు సంతోష్, వడ్ల సతీష్, బోదు శంకర్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల నర్సింగ్ కాలేజీలో ర్యాగింగ్‌పై విచారణ

- పీడీఎస్‌యూ ధర్నా

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని బర్దిపూర్ శివారులోగల తిరుమల నర్సింగ్ కళాశాలలో నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్, ఎస్ఐ కచ్చకాయల గణేష్ శుక్రవారం సందర్శించి విచారణ చేపట్టారు. నిజామాబాద్ ఏసీపీ తిరుమల నర్సింగ్ కళాశాల సందర్శించి యాజమాన్యం, అధ్యాపకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. సీనియర్ విద్యార్థి కొట్టిన ఘటనలో ఇద్దరు జూనియర్ విద్యార్థులపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. అంతకుముందు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో తిరుమల కళాశాల గేటు ఎదుట కళాశాలలో ర్యాగింగ్ నిరసిస్తూ పీడీఎస్ నాయకులు పలువురు శుక్రవారం మధ్యాహ్నం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గణేస్ మాట్లాడుతూ.. సీనియర్ విద్యార్థులను వదిలి జూనియర్ విద్యార్థులపై కేసులు నమోదుచేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. వేధింపుల విషయంలో కళాశాల యాజమాన్యానికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ర్యాగింగ్ జరగలేదని, వ్యక్తిగత విషయంలో గొడవ జరిగిందని కళాశాల కరస్పాండెంట్ పద్మావతిరెడ్డి మీడియాకు చెప్పారన్నారు. కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ పార్మాసీ విద్యార్థులను ర్యాగింగ్ చేయడం ఆ విషయంలో యాజమాన్యం స్పందించకపోవడం తగదన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



విచారణ చేపడుతున్న పోలీసులు

వ్యభిచార గృహం నిర్వాహకులకు మూడేళ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్

రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో వ్యభిచారం నిర్వహిస్తు పట్టుబడిన ఫాతిమా బీ, ఉషం మల్కయ్య, షేక్ లతీఫ్‌కు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ బోధన్ కోర్టు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దేవన్ అజయ్ కుమార్ తీర్పు వెల్లడించారు. 2019 మార్చిలో అక్బర్ నగర్‌లో వ్యభిచార గృహంపై రుద్రూర్ పోలీసులు దాడిచేసి నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేసిన అప్పటి ఎస్సై దామోదర్ రెడ్డి కోర్టుకు చార్జీషీటు దాఖలు చేశారు. పోలీసు సాక్షుల తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య వాదించారు. శుక్రవారం కేసు సాక్షాలను పరిశీలించారు. వ్యభిచార గృహం నడిపిన ముద్దాయి ఫాతిమాబికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 200 రూపాయల జరిమానా విధించారు. జరిమాన కట్ట లేని పక్షంలో నెల రోజుల సాధారణ జైలు శిక్ష వేయాలని తీర్పునిచ్చారు. అదేవిదంగా డబ్బులు ఇస్తానని ఓ మహిళతో వ్యభిచారం నిర్వహించిన ఉషం మల్కయ్యకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 300 రూపాయల జరిమానా, జరిమాన కట్టలేని పక్షంలో 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసుకు సహకరించిన రుద్రూర్ ఎస్ఐ రవీందర్, ఇన్‌స్పెక్టర్ జాన్ రెడ్డి , లైసెన్ పోలీస్ ఆఫీసర్ శంకర్, సాయన్న కానిస్టేబుల్ ఉన్నారు.

పంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేసిన నాయకులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ తూము అంజమ్మ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పరిపాలన సులభ్యం కోసం ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలను మంజూరు చేశారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఎంపిటిసి వెంకట్రావ్, సొసైటీ ఛైర్మెన్ బ్రహ్మరెడ్డి, మాజీ ఛైర్మన్ వెంకేటేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు తూము రవిందర్ రెడ్డి, చెన్నారెడ్డి,.మహిళలు పాల్గొన్నారు.

ఇటుక బట్టి కార్మికులకు రక్షణ ఏది?

- వడగండ్ల వర్షంపడితే ప్రాణాలకు రక్షణ ఎవరు?

నవతెలంగాణ-వర్ని

ఉమ్మడి వర్ని మండలంలో ఇటుక బట్టీలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ బట్టీల్లో పనిచేయడానికి కర్ణాటక , మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూలీలను తెచ్చుకొని ఇటుకను తయారు చేయిస్తారు. వీరికి ముందుగా కొన్ని డబ్బులు ఇచ్చి వేసవికాలం నుంచి వర్షాకాలం వరకు పని చేయించుకుంటారు. వెయ్యి ఇటుకలు భార్యాభర్తలు కలిసి తయారుచేస్తే యజమాని రోజుకు రూ. 600 రూపాయలు ఇస్తారు.

చాలీచాలని కూలి.

ప్రాణాలకు రక్షణ లేదు.

ధరలు అధికంగా పెరిగిన ముడి సరుకులు కొనుక్కునే పరిస్థితి ఇటిక బట్టి కార్మికులకు లేకుండా పోయింది. వారు రోజుకు రెండువేలు ఇటుకలు తయారు చేస్తే 1200 రూపాయలు వస్తాయి. వాటిని కూడా విడుతలవారీగా ఇస్తున్నారని కూలీలు చెబుతున్నారు. దీనితో ముందుగా అడ్వాన్స్‌లో కూడా డబ్బులు కట్ చేయడంతో వలస వచ్చిన ఇటుక బట్టి కూలీలు ఆకలి తీర్చుకోలేకపోతున్నారు. కూలీలకు రేకుల షెడ్ల నివాసం కల్పించి నీటి వసతి ఉండేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలి. కానీ ఇటుకలతో కూలీలే నామమాత్రంగా ఆవాసం పైన రేకులు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారు. గాలులు, అకాల వర్షాలకు కూలీలు ప్రమాదం జరిగే ఆస్కారం లేకపోలేదు. వీరికి రక్షణ కల్పించడంలో ఇటుక బట్టి యజమాన్యం పూర్తిగా విఫలం అవుతుంది. వారి జేబులు నింపుకోవడం కోసమే కూలీలను వాడుకుంటున్నారని ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ మాత్రం అసలుకే లేకపోవడంతో ఇటికబట్టి యజమానులు ఆడిందే ఆటగా మారింది.



తాత్కాలిక నివాసాల్లో తలదాచుకుంటున్న ఇటుక బట్టీ కార్మికులు

సీసీ మంజూరు చేయడం హర్షణీయం



సీసీ పనులు పరిశీలిస్తున్న ఎంపీటీసీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలోని గ్రామ పంచాయతీ ముందర సీసీ చేయడానికి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షనీయమని ఎంపిటిసి మారంపల్లి సుధాకర్ అన్నారు. ఆయన పనులను శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ముందు ఎన్నో ఏళ్లుగా సీసీ లేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు విన్నవించగా వెంటనే 30లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. పనులను నాణ్యతతో పూర్తి చేసే విధంగా చూస్తున్నామని ఆయన వివరించారు.

రక్తదానం చేసిన వినయ్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



హైదరాబాద్‌లోని ఉషా ముళ్ళపూడి ఆసుపత్రిలో శుక్రవారం బీజేపీ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరు వినయ్ రెడ్డి రక్తదానం చేశారు. పట్టణానికి చెందిన బాలాజీ జ్యువలర్స్ కిషన్ అన్న శ్రీరామ్ రమణయ్య అత్యవసరంగా రక్తం అవసరముండడం తో వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు..

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

లింగయ్యపల్లి ఉప సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

కామారెడ్డి మండలంలోని లింగయిపల్లి గ్రామ ఉప సర్పంచ్ నాగుల నర్సింలు తెరాస పార్టీకి రాజీనామా చేసి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న షబ్బీర్‌అలీ

క్షేత్ర సహాయకులకు సిమ్ కార్డ్స్ అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం క్షేత్ర సహాయకులకు ప్రభుత్వం నుండి వచ్చిన నూతన సిమ్ కార్డులను ఎంపీడీవో విజయ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సవిత, టి ఏ లు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు బలరాం, నరేందర్, చిన్న స్వామి, భూమయ్య పరశురాం పాల్గొన్నారు.



జోడో పాదయాత్రను జయప్రదం చేయండి



గాంధారిలో మాట్లాడుతున్న మదన్‌మోహన్‌రావు

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్/గాంధారి

టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ప్రారంభించిన హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర శనివారం కామారెడ్డి నియోజకవర్గంలో కొనసాగనున్నట్టు పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. శనివారం రాత్రి 8 గంటలకు సారంపల్లి పాత వాని విద్యాలయం నుండి చిన్న మల్లారెడ్డి, లింగయ్య పల్లి రోడ్డు, రాజంపేట్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం పాదయాత్ర సాగనున్నట్టు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుండి జిల్లా కేంద్రంలో పాదయాత్ర కొనసాగిస్తూ రాత్రి 8 గంటలకు నిజాంసాగర్ చౌరస్తా వద్ద సభతో రేవంత్‌రెడ్డి పాదయాత్ర కామారెడ్డి నియోజకవర్గంలో పూర్తి అవుతుందని, కావున ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

గాంధారి : ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కొనసాగనున్న రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్‌మోహన్ కోరారు. గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదివారం ఉదయం భూంపల్లి గ్రామంలో ప్రాణహిత చేవెళ్ల రిజర్వాయర్‌ను సందర్శించి సాయంత్రం పాదయాత్ర గుడిమెట్ నుండి మొదలై గాంధారి మండల కేంద్రంలో చద్మల్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారని తెలిపారు. కార్నర్ మీటింగ్ లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ పై ఛార్జ్ షీట్ విడుదల చేస్తామన్నారు. ఈ పాదయాత్రను ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గాంధారి మండల అధ్యక్షులు తూర్పు రాజులు , లింగా గౌడ్ , రమేష్ పటేల్, పరమేష్, అబ్బాషేక్, ఆకుల లక్ష్మన్, బిస గణేష్, గుర్రం సంతోష్, బాపురావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు అడిగినా, ఇచ్చినా
డబుల్‌బెడ్ రూంలు వాపస్

- ప్రజా ప్రతినిధులు తప్పు చేస్తే సహించేది లేదు
- అర్హులందరికీ విడుతల వారీగా ఇండ్లు ఇస్తాం
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులకు నగదు అందజేస్తున్న స్పీకర్ పోచారం..



బాన్సువాడలో 117 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

నవతెలంగాణ-వర్ని

డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి అందజేయడంతో రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గం ముందంజలో ఉందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సీఎం ప్రత్యేక చొరవతో ప్రత్యేకంగా మన నియోజకవర్గానికి కోరిన వెంటనే ఇండ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. శుక్రవారం వర్ని మండల కేంద్రంలోని ఎస్ఎన్ పురం గ్రామ పంచాయతీలో మైనార్టీ ఫంక్షన్ హాల్ లో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ని మండల పరిధిలోగల పలు గ్రామాల్లోని డబుల్ బెడ్రూంలు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు 8 కోట్ల 70 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. మిగతా లబ్దిదారులకు బిల్లులు రాకుంటే చింతించవలసిన అవసరం లేదని త్వరలో వారికి కూడా బిల్లులు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న బిల్లులు గాని ముఖ్యమంత్రి కొత్తగా ప్రకటించిన మూడు లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ లో లబ్ధిదారుల నుంచి ఎవరైనా లంచం అడిగిన లంచం ఇచ్చిన లబ్ధిదారుల నుంచి ఇల్లు తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బాన్సువాడ నియోజకవర్గంపై ఉన్న అభిమానంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు 300 కోట్లు నిధులు ఇస్తే బాన్సువాడ నియోజకవర్గానికి మాత్రం రూ.150 కోట్లు ఇచ్చినట్టు తెలిపారు.

బాన్సువాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు 11వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గూడు లేని పేద ప్రజలకు అందజేసినట్టు తెలిపారు. ఇందులో ప్రజాప్రతినిధుల సహకారంతో నిర్మాణాలు పూర్తి అవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో కూడా కొన్ని పనులు అభివృద్ధి చేసుకోవడానికి నిధులు మంజూరు చేశానని ఆ పనులను కూడా సర్పంచులు ఎంపీటీసీలు ముందుకు తీసుకువెళ్లి పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఎలాంటి పని కూడా ఆపకూడదని ప్రజలకు అన్ని విధాల పనులు పూర్తిచేసి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని ఆయన తెలిపినారు.

భవన కార్మికులకు సర్టిఫికెట్ల పంపిణీ

నేషనల్ అకాడమీ సంస్థ నుంచి మేస్త్రి కూలీలు సంబంధించిన వారికి నేస్తం అకాడమీ ద్వారా నెల రోజులపాటు శిక్షణ పొందిన వారికి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉచిత శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి హరిదాస్, మండల అధ్యక్షులు గిరి, ఎఎంసి వైస్ చైర్మన్ గోపాల్, హౌసింగ్ ఏఈ నగేష్, తాసిల్దార్ విట్టల్, ఎంపిడిఓ బసిరుద్దీన్, వైస్ ఎంపీపీ గంధ్ల బాలరాజు, కో ఆప్షన్ నెంబర్ కరీం, ఉప సర్పంచ్ కంది కృష్ణ, సర్పంచులు పద్మ, కవిత, అనిత వెంకట్ గౌడ్, వెంకన్న, పద్మ నాగభూషణం ,జాకోర పిఏసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఏడుగుల సాయిలు, ఎంపీటీసీ సాయిలు , సీనియర్ నాయకులు మేక బుజ్జి అన, ప్రదీప్ పలు గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పారుతున్న మురుగు.. పట్టని పంచాయతీ

శుభ్రం చేసుకుంటున్న మహిళలు

నవతెలంగాణ-మద్నూర్



శుభ్రం చేస్తున్న మహిళ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాల శుభ్రత కోసం కార్మికులను నియమిస్తూ ప్రతి నెల 8,500 రూపాయలు పంచాయతీల ద్వారా జీతాలు చెల్లిస్తుంది కార్మికులు ఉన్నప్పటికీ డోంగ్లి నూతన మండల కేంద్రంలో మురికి కాలువల శుభ్రత పరచడంలో ఆ గ్రామపంచాయతీ పాలకవర్గం గానీ పంచాయతీ అధికారులు గాని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మురికి కాలువలను గ్రామస్తులే శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతుఆన్నరు.గ్రామంలో ఇంటి ముందర మురికి కాలువలను ఆ గ్రామ మహిళలే శుభ్రం చేసుకుంటున్నారు. మురుగు నిలుస్తుండటంతో దుర్గంధం వస్తుందని దీంతో తామే శుభ్రం చేసుకుంటున్నట్టు తెలిపారు. పంచాయతీ పాలకవర్గంగానీ పంచాయతీ అధికారులు గానీ ఇప్పటికైనా పట్టించుకోని మురికి కాలువలు శుభ్రత పాటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మద్యానికి బానిసై ఇంట్లో కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎల్లారెడ్డి పట్టణం కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి పట్టణం కేంద్రానికి చెందిన జంగమయి కార్తీక్ (35) అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా రోజు మద్యం సేవించి ఇంట్లో భార్య అయిన కీర్తి నీ బూతు మాటలతో తిడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని ఆయన భార్య భయానికి పక్కవారి ఇంట్లో పడుకుంది. తెల్లవారుజామున లేచి వారి ఇంటికి వెళ్లి ఇంటి ముందు శుభ్రం చేసి ఇంట్లోకి వెళ్దామని తలుపులు తీయగా రాకపోవడంతో వారి బంధువులైన విశాల్, కిరణ్. వచ్చి చూడగా ఇంట్లో పచ్చని తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని చూడగా అప్పటికే మృతి చెందడంతో ప్రతి భార్య కీర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తాను ఎల్లారెడ్డి ఎస్ఐ గణేష్ తెలిపారు.

మరుగుదొడ్డి ఉన్నా లేనట్టే

- గాంధారి బస్టాండ్‌లో నిరుపయోగంగా మారడంతో ప్రయాణీకులకు ఇక్కట్లు

నవతెలంగాణ-గాంధారి



బస్టాండ్‌లో మూసివేసి ఉన్న మరుగుదొడ్డి

లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్డి.. నిర్వహణ లేక మూలకు పడ్డది. దీంతో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణీకులకు ఇక్కట్లు తప్పడం లేదు. గాంధారి మండల కేంద్రంలో బస్టాండ్‌లో నుంచి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. వీరికి సౌకర్యంగా ఉండేందుకు మరుగు దొడ్లను లక్షలు వెచ్చించి నిర్మించారు. నీటి సదుపాయం సైతం కల్పించారు. కానీ వాటి నిర్వహణ చూసుకునే వారు లేకపోవడంతో ప్రస్తుతం మూత పడ్డది. తాళం వేసి ఉంచారు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్టీసీ వారు లక్షల్లో కిరాయిలు వసూలు చేస్తున్న సౌకర్యాలు కల్పించడంలో మాత్రం వెనుకంజ వేస్తున్నారు. ఆర్టీసీ మహిళా కండక్టర్లు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటు అధికారులు పట్టించుకోక అటు ప్రజా ప్రతినిధులు పట్టించుకోక గాంధారి బస్టాండ్ సమస్యలకు నిలయంగా మారింది. మహిళలను గౌరవిస్తామని గొప్పలు చెప్పున్నా అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడం లేదని మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి మరుగు దొడ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

వినియోగంలోకి తేవాలి

సద్దాం.. రాంపూర్ గడ్డ



గాంధారి బస్టాండ్‌లో మరుగుదొడ్లు ఉన్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాడుకలో లేకుండా పోయాయి. నిర్వహణ చేపట్టేవారు లేక తాళం పడింది. అధికారులు తక్షణమే స్పందించి మరుగుదొడ్లను ఉపయో గంలోకి తీసుకువచ్చి ప్రయాణికుల ఇబ్బంది తీర్చాలి.

ఆలయం వద్ద బోరు తవ్వకం



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కుల సభ్యులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగపేట్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద శుక్రవారం జడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష రెడ్డి నిధులతో బోర్ తవ్వకానికి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఆలయం వద్ద తాగునీటి సమస్య ఉండటంతో బోరు వేయించాలని జడ్పీటీసీ దృష్టికి తీసుకురాగానే ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశానుసారం నిధులు మంజూరు చేసిన జడ్పీటీసీకి ముదిరాజ్ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్, శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దురిశెట్టి అశోక్, సర్పంచ్ బొల్లు లావణ్య, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, మోతే సర్పంచ్ ఏలేటి రామిరెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లారం గౌరవ, అధ్యక్షులు బొల్లారం సాయిలు చేతుల మీదుగా టెంకాయ కొట్టి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కౌడ రవి. వార్డ్ సభ్యులు మంద ప్రసాద్ రమేష్ కార్యవర్గ సభ్యులు చామంతుల వెంకటి, రాజారాం బాలయ్య, లింగాల అశోక్, మంద కృష్ణయ్య, రాజారాం సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి

- పల్లెల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లిలో..

నవతెలంగాణ-జుక్కల్/రామారెడ్డి/మద్నూర్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్టు పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. పలు చోట్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

జుక్కల్ మండలంలోని కంతాలీ తాండా లో జాతీయ ఉపాదీహమీలో భాగంగా ఐదు లక్షల రూపాయల వ్యయంతో సిసిరోడ్డు పనులను శనివారం ఉప సర్పంచ్ గంగాధర్, స్థానిక నాయకులతో కలిసి మాజీవిండో చైర్మన్ రాజు పటేల్ ప్రారంబించారని జేపీఎస్ రవీందర్ తెలిపారు. ఈ మారుమూల గిరిజన తండాలో సీసీ రోడ్డు వేయడం ప్రారంబించడంతో తాండాలో నివాసం ఉంటున్న ప్రజలు సర్పంచ్ శాంతాబాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మాజీ విండో చైర్మన్, స్థానిక నాయకులు సీతారాం, శివాజీ, లక్ష్మన్, సంజయ్, శ్రీహరి, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని ఇస్సన్నపల్లిలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ ముత్తినేని రవీందర్‌రావు, స్థానిక సర్పంచ్ కందూరి బాలమణి లింబాద్రితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ. ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభిం చామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంటు రాజేందర్, రైతుబంధు డైరెక్టర్ కాసర్ల రాజేందర్, నాయకులు కందూరి లింబాద్రి, ముచ్చ గంగాధర్, శంకర్, శ్యామ్ రావు, సిద్ధం బైరయ్య, సిద్ధం నరేష్, రామ్ రెడ్డి, బాపురెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్ మండలం అంతాపూర్‌లో

మద్నూర్ : మద్నూర్ మండలంలోని అంతపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆ గ్రామ సర్పంచ్ సుగుణబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అంతాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరయ్యే నిధులతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు వాడవాడలో మురికి కాలువల నిర్మాణం పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ గ్రామ కార్యదర్శి ప్రమోద్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రాజు శంకర్ పటేల్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ పరీక్షకు 24 మంది గైర్హాజరు

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మొదటి సంవత్సరవం ఇంగ్లీష్ పేపర్ పరీక్షలకు 208 మంది విద్యార్థులకు గాను 24 మంది గైర్హజరైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ అరవింద్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు.

జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు ఏటీఎస్ శ్రీనివాస్ ఎంపిక



నవతెలంగాణ-నవీపేట్

జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైనందుకు సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్‌ను పాలకవర్గంతో పాటు స్థానికులు శుక్రవారం సన్మానించారు. గోవాలో జరిగే జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ఈనెల 19 నుండి 26 వరకు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయాల్లో రాణిస్తూనే క్రీడల్లో సైతం రాణిస్తున్న ఏకైక వ్యక్తి ఏ టి ఎస్ శ్రీనివాస్ అని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

జంబి గద్దె నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ గోలెం మోహన్ జంబి గద్దె నిర్మాణానికి భూమి పూజ చేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామఅభివృద్ధి కమిటీ, గ్రామస్తుల సహకారంతో ఈనిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి జోగిన్ పల్లి శేఖర్ గౌడ్, విడిసి చైర్మెన్ కుర్రోళ్ళ శ్రీకాంత్, వైస్ చైర్మెన్ గోలెం గంగారాం, కూన సాయిలు, కుంట శ్రీనివాస్, దొడ్డెనుక రాజేశ్వర్, కనకం సుమన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పసుపు తడవకుండా టార్పలిన్లు అందజేత



పసుపు సంచులపై ఏర్పాటుచేసిన టార్పాలిన్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ మార్కెట్ కమిటీకి గురువారం 25 వేల బ్యాగుల పసుపు రావడంతో అన్ని పసుపు సంచులను షెడ్డుల కింద ఉంచారు. వర్షానికి పసుపు తడవకుండా ఉండేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ టార్పాలిన్లను రైతులకు అందించారు. అసలే ఈ సంవత్సరం పసుపు పంట తక్కువగా పండింది. అయినప్పటికీ ధరలేక రైతులు ఇబ్బంది పెడుతుంటే అకాల వర్షాలు కురవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎటువంటి నష్టం వాటిల్లకుండా మార్కెట్ కమిటీ చర్యలు తీసుకోవడం రైతులకు ఉరటనిచ్చింది. అక్కడక్కడా కొంత మేర నీరు నిలిచాయి. టార్పలిన్‌లతో పసుపు తడవలేదు.

కవిత నిర్దోషిగా నిరూపించుకోవాలి



మాట్లాడుతున్న సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

లిక్కర్ స్కాంలో న్యాయపరంగా నిర్దోషిగా నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్సీ కవితపైనే ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సీపీఐ కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ఇటీవల కాలంలో బీజేపీయేతర పార్టీలపై ఈడీ, సీబీఐ, ఏసీబీ దాడులను చేయడం పరిపాటిగా మారిందని తెలిపారు. ఈ దాడులను ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితపై ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఈడీ అధికారులు చేస్తున్న ఆరోపణలను న్యాయపరంగా నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్సీ కవితపైన ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశం ఢిల్లీలో జరుగుతుందేమో అన్న పద్ధతిలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఢిల్లీకి ప్రయాణం కావడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లేక లేక పెట్టిన పరీక్షల్లో ఇటీవల గ్రూప్ -1 పేపర్ లీకేజీ వల్ల నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి ధైర్యం చెప్పాల్సిన ప్రజా ప్రతినిధులు, ఢిల్లీ యాత్ర పెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ నవ్యతో ఎమ్మెల్యే రాజయ్య సంభాషించిన విషయాలన్నీ పత్రికాముఖంగా తెలిపిన బాధ్యులపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఏ.విటల్ గౌడ్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేసి ముగ్గుపోయిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో ప్రైమరీ హైస్కూల్లో కిచెన్ షెడ్, బాత్రూంల నిర్మాణానికి సర్పంచ్ సిద్ధార్థ శుక్రవారం భూమి పూజ చేశారు. ఎన్ఆర్ఇజిఎస్ నుండి కిచెన్ కు 8 లక్షల రూపాయలు, బాత్రూంల నిర్మాణానికి 4 లక్షల రూపాయలు కేటాయించారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ఊరు-మనబడితోపాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి గ్రామ అభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషితో జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీటీసీ నిర్మల సుదర్శన్, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ అజీం, గ్రామస్తులు పాల్గొన్నారు

కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్‌లోలం సత్యనారాయణ, ఉపసర్పంచ్ రఘునాథన్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంను తండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇందల్‌వాయి మండలంలోని మల్లాపూర్ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు రఘునాథన్, (రాము) అన్నారు. శుక్రవారం మల్లాపూర్‌లో కంటిశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ లోలం సత్యనారాయణ, ఉపసర్పంచ్ రఘునథన్, (రాము) మాట్లాడుతూ..పంచాయతీలో నెలకొల్పిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరికీ కంటి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కంటి పరీక్ష శిబిరానికి రప్పించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు, ఏఎన్ఎం దేవి మెరి, కార్యదర్శి అనూష, ఆశా కార్యకర్తలు, ఐకేపీ, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కలకు ధాత్రి టౌన్‌షిప్ అనువైంది

- నేటితో ముగియనున్న ధాత్రి టౌన్ షిప్ ప్లాట్ల వేలం



వేలం పాట నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు ధాత్రి టౌన్ షిప్ ఎంతో అనువైనదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. నిజామాబాద్ శివారులోని మల్లారం వద్ద ఏర్పాటు చేసిన ధాత్రి టౌన్ షిప్‌లో ప్లాట్ల విక్రయాల కోసం చేపట్టిన బహిరంగ వేలం ప్రక్రియ శనివారంతో ముగియనుంది. ఈ నెల 16నుంచి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని అనుమతులు, డీటీసీపీ అప్రూవుడ్ లేఅవుట్ కలిగిన ధాత్రి టౌన్ షిప్‌లో తగ్గింపు ధరతో ప్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉద్యోగులు, వ్యాపారులు, ఎన్ఆర్ఐ లకు సులభ వాయిదాల వెసులుబాటుతో రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సకల సదుపాయాలతో సర్వాంగ సుందరంగా మోడల్ టౌన్ షిప్ రూపుదిద్దుకుంటోందని అన్నారు. 76 ఎకరాలపై చిలుకు విస్తీర్ణంలో వివిధ సైజులలో మొత్తం 316 ప్లాట్లు టౌన్ షిప్‌లో అందుబాటులోకి రానున్నాయని వివరించారు. తొలి విడతలో 80 ప్లాట్ల అమ్మకాల కోసం గత నవంబర్ నెలలో మొదటి విడతగా వేలం ప్రక్రియ నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం మరో 150 ప్లాట్ల విక్రయానికి రెండవ విడతగా చేపట్టిన వేలం నేటితో ముగియనున్న దృష్ట్యా ధాత్రి టౌన్ షిప్‌లో వివిధ సైజులలో ఉన్న ప్లాట్లను ఔత్సాహికులు సొంతం చేసుకునేందుకు శనివారం బహిరంగ వేలంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉగ్యోగులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.

పేపర్ లీకేజీతో నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నర్థకం చేసిన టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ ఉదంతాన్ని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూరు జిల్లా విస్తారక్ నైతం మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు లేకుండా చేసి సీఎం కేసీఆర్ ఒక తరం విద్యార్థుల జీవితాలను నాశనం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్, 2017 పీఆర్సీ నివేదిక ప్రకారం 1,91,126 ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కాడని తెలిపారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల తరువాత ఒకే సారి 17 ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నోటిఫికేషన్లు చూసి లక్షల రూపాలు ఖర్చు చేసుకొని కోచింగ్‌లకు వెళుతూ ప్రిపేర్ అవుతుంటే టీఎస్పిఎస్సిలో ప్రశ్నాపత్రాల లీకేజీతో నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారన్నారు. టిఎస్పిఎస్సి, ప్రభుత్వం కుమ్మక్కై వందల కోట్ల రూపాయల దండుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. టిఎస్పిఎస్సి ప్రశ్న పత్రాల లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ చేయాలని, ప్రశ్న పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలని, చైర్మన్ ను తొలగించాలని మొత్తం ప్రక్షాళన చేయాలని, ప్రశ్న పత్రాలు లీకేజీ చేసి అమ్ముకుంటున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బుక్య సాయికుమార్, ప్రవీణ్ సాయిలు, శ్రీకాంత్, అభిలాష్, సాయికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకనే కవితపై ఆరోపణలు



మాట్లాడుతున్న శివసాయి పటేల్

నవతెలంగాణ-బోధన్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను రాజకీయంగా ఎదుర్కొనలేక బీజేపీ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తూ ఈడి విచారణ అంటూ వేధించడం సమంజసం కాదని చిట్టెపు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ సాయి పటేల్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలం పెంటఖుర్దు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితను రాజకీయంగా ఎదుర్కోలేక ఈడీ విచారణల పేరుతో అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎమ్మెల్సీ కవిత ఎంపీగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఎన్నో సేవలను అందించారన్నారు. నాయకత్వ లక్షణాలు లేని ఎంపీ అర్వింద్ సైతం కవితపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. విచారణల పేరుతో మహిళ ప్రజా ప్రతినిధిని ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నిరుపేదలకు నిత్యన్నదానాన్ని ఏర్పాటు చేసి వారిని ఆదుకున్నారని, కులమతాలకు అతీతంగా సేవలందించి రాష్ట్ర ప్రజల గుండెల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా పేరు సాధించిన నాయకురాలిని బద్నాంచేసే ప్రయత్నాలు మానుకోవా లన్నారు. ప్రజా ప్రతినిధుల విషయంలోనే చట్టాలను ఉల్లంఘిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుంటే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పెంటాఖుర్దు క్యాంప్ సర్పంచ్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్ల నాగయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తుకారాం, అబూద్, రమేష్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 26న మహారాష్ట్రలోని కాందార్‌లోహాలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగే భారీ బహిరంగ సభ స్థలం ఏర్పాట్లను మహారాష్ట్ర స్థానిక నేతలతో ఎమ్మెల్యే పీయూసీ ఛైర్మన్. బీఆర్ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అక్కడ సభ స్థలాన్ని, ఏర్పాట్ల గురించి స్థానిక నేతలలో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో హిమాన్షు తివారి(బిఆర్ఎస్ పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీ), మాణిక్ కదం (బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర కిషన్ సెల్ అధ్యక్షుడు), ప్రవీణ్,శివాన్క్, అంకిత్ యాదవ్ మరియు గణేష్ బాబు రావు కదం,తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మండల సమాఖ్య విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల సమాఖ్యలో మోడల్ మండల సమాఖ్య విజన్ బిల్డింగ్‌పై మండలంలోని అన్ని గ్రామాల వీవోఏలకు, అధ్యక్షులకు శిక్షణ ఇచ్చినట్టు ఏపీఎం రవీందర్ రెడ్డి తెలిపారు . వార్షిక ప్రణాళిక తయారీపై సిబ్బందికి సీబీఓ ఆడిటర్ జనార్ధన్, భోజన్న శిక్షనిచ్చారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మండల సమైక్య సిబ్బంది అన్ని గ్రామాల వీవోఏలు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయగా కొత్తపేట గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులకు జెడ్పీటీసీ బొల్లెంక సుమలత గోపాల్ రెడ్డి భూమిపూజ చేశారు. సర్పంచ్ బొడిగే లావణ్య ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్ సుదర్శన్, ఎంపీపీ అనూష ప్రేమ్‌దాస్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్, ముత్తకుంట పీఏసీఎస్ చైర్మన్ పైసా స్వామి, గుండారం పీఏసీఎస్ చైర్మెన్ శ్రీధర్, ఎంపీటీసీ గంగాధర్, వార్డు సభ్యులు ఆనంద్, పావని, భూమాగౌడ్, పాండు నాయక్, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కాసుల బాల్‌రాజ్

కాసుల బాలరాజ్

నవతెలంగాణ-కోటగిరి

రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20న నర్సుల్లాబాద్ నుండి బాన్సువాడ వరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త తరలి రావాలని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర దేశాయ్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, నాయకులు ఆయుబ్, మారుతి తదితరులు పాల్గొన్నారుమారుతి తదితరులు పాల్గొన్నారు

పోస్టల్ బీమా పాలసీలను వినియోగించుకోండి

నవతెలంగాణ-ఆర్మూర్

డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల బ్రాంచ్ పోస్టాఫీసుల్లో పట్టణ పోస్టాఫీసుల్లో పట్టభద్రులకు తపాల జీవిత బీమా పాలసీలు తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్‌ను కల్పిస్తుందని, ఈ పథకంను సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ డివిజన్ సహాయ పర్యవేక్షకురాలు యాపరు సురేఖ తెలిపారు . జిరాయత్ నగర్ లోని సబ్ పోస్టాఫీస్ కార్యాలయంలో శుక్రవారం పాలసీలపై అవగాహన కార్యక్రమంతోపాటు తపాలా జీవిత బీమా పాలసీలకు సంబంధించిన కరపత్రాలను పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పాలసీలు ఈనెల 10వ తేదీ నుండి 31 వరకు ప్రత్యేక మేళాలు డివిజన్ స్థాయిలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

అబాకాస్ జిల్లా స్థాయి పోటీలు



నవతెలంగాణ-ముప్కాల్

విశ్వం స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో అబాకస్ జిల్లాస్థాయి పోటీలు శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్లో నిర్వహించినట్టు విశ్వం స్కూల్ లాబ్స్ తెలంగాణ మేనేజర్ మారుతీ తెలిపారు. ఈ పోటీల్లో శాంభవి పాఠశాల విద్యార్థులు 10 మంది అబాకస్ వేదిక్ మాథ్స్ పరీక్షల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభచూపి విజేతలుగా ఎంపికై హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా శాంభవి పాఠశాల చైర్మన్ మధుసూదన్ రాజు మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు అబాకస్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఛైర్మెన్ మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ ఇంద్రాణి, విశ్వం స్కూల్ లాబ్స్ మేనేజర్ లక్ష్మినారాయణ, శివ, రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

జగదాంబ దేవి ఆలయ కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ

నవతెలంగాణసిరికొండ

మండలంలోని ముషీర్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జగదాంబ దేవి ఆలయం సభ్యులు ఆలయ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా మాలావత్ జగన్‌లాల్, కార్యదర్శిగా దేగావత్ మోతి సింగ్, కోశాధికారిగా దేగావత్ పరశురాం, కార్యవర్గ సభ్యులుగా దేగావత్ మోజీరామ్, భూపతి గూగులోత్, దేగావత్ ఈశ్వర్ మాలావత్ గోపీచంద్, బాణావత్ రాజేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గజల్‌లాల్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో చైర్మన్‌గా ఏకగ్రీవం చేసినందుకు ఆలయం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాండ నాయకులు నౌసీలాల్, కపుర, లాల్ సింగ్, శంకర్, లక్ష్మణ్, పొట్టియా, రాజు, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ అంత్యోదయ గ్రామసభలు



మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని రెంజల్, దూపల్లి, వీరన్న గుట్ట తాండ గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ అంత్యోదయ గ్రామసభలను ఏర్పాటు చేశారు. సర్పంచులు ఎమ్మెస్ రమేష్ కుమార్, శనిగరం సాయి రెడ్డి, జాదవ్ గణేష్ స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల వివరాలను తెలియజేశారని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు ఎంపీడీవో, ప్రభుత్వ పాఠశాలలు, ఐకేపీ, సబ్ సెంటర్లు, గ్రంథాలయాలు, తదితర కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలను తెలియజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్లు పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ర్యాగింగ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తిరుమల నర్సింగ్ కళాశాల యాజమాన్య నిర్లక్ష్యం కారణంగానే ర్యాగింగ్, గొడవలు నిత్యం జరుగుతున్నాయని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఘటనలు యాజమాన్యం దృష్టికి వచ్చినా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. అక్కడ జరుగుతున్న ర్యాగింగ్ గాని, ఇతర గొడవలను అరికట్టాల్సిన బాధ్యత యాజమాన్యం పైననే ఉందన్నారు. ఈఘటనపై పోలీస్ యంత్రాంగం సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ పై వేసవి ఆరుతడి, పంటలు, కూరగాయపెంపకం, పసుపు కొత్త రకం వంగడాలు, సుగంధ ద్రవ్యాలపై రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అధికారులు హరికృష్ణ, మహేందర్, పసుపు పరిశోధన అధికారి, ఉద్యాన శాఖ అధికారి సుమన్ , నరేష్, రవికుమార్, సెక్రటరీ , గ్రామ యువ రైతులు పాల్గొన్నారు .

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, నూతనంగా మంజూరైనా పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్ గ్రామపంచాయతీ సిబ్బంది,యోగేష్ అంగన్వాడీ టీచర్లు, రాధిక, ఆశాలత, ఆశకార్యకర్తలు, శోభ, చిన్నమ్మ వీఆర్ఏ హారిక, వంశీకృష్ణ, గంగయ్య పాల్గొన్నారు..

పరీక్ష అట్టలు, పెన్నుల పంపిణీ



పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేస్తున్న పోశెట్టి

నవతెలంగాణ-రెంజల్

మండలంలో తాడ్‌బిలోలి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జన వికాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు, పెన్నులు, వాటర్ బాటిల్స్, పండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. జన వికాస్ సేవా సంస్థ వ్యవస్థాపకులు తెండు పోశెట్టి, మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పూలే, భగత్ సింగ్ ల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో వీటిని అందజేశానన్నారు. నవీపేట్ మండలంతో పాటు రెంజల్ మండలంలో పదవ తరగతి విద్యార్థులకు తన వంతు చేయూతను అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతకుంట లక్ష్మి లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సయ్య రైతు సమన్వయ కమిటీ జిల్లా నాయకులు మౌలానా, రాంపూర్ సర్పంచ్ కల్పన, సంధ్య, దేవాలయ కమిటీ చైర్మన్ లింగాల అబ్బన్న, మల్ల సాయిలు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మధు, మాజీ ఉపసర్పంచ్ అన్వర్, ఉమర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.